ప్రజాశక్తి
శనివారం 15 జూన్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ముగ్గురికీ కీలక శాఖలు

- లోకేష్‌కు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ల శాఖ
- మనోహర్‌కు పౌరసరఫరాలు, సత్యప్రసాద్‌కు రెవెన్యూ శాఖలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

నారా లోకేష్
మానవ వనరులు (విద్యాశాఖ), ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ల

నాదెండ్ల మనోహర్
ఆహారం, పౌరసరఫరాల శాఖ

అనగాని సత్యప్రసాద్
రెవెన్యూ శాఖ

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ముగ్గురు మంత్రులకు సిఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కీలక శాఖలను అప్పగించారు. మంగళగిరి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నారా లోకేష్‌కు మానవ వనరులు (విద్యాశాఖ), ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ల శాఖల మంత్రిగా నియమించారు. తెనాలి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నాదెండ్ల మనోహర్‌కు ఆహారం, పౌరసరఫరాలశాఖను, రేపల్లె నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అనగాని సత్యప్రసాద్‌కు రెవెన్యూశాఖను అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మీరబ్‌కుమార్ ప్రసాద్ శాఖల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేశారు. నారా లోకేష్ ఎమ్మెల్సీగా ఉంటూ 2017 నుంచి 2019 వరకు మంత్రిగా పంచాయతీరాజ్, ఐటి శాఖల మంత్రిగా పనిచేశారు. ఆయన జిల్లా నుంచి రెండోసారి మంత్రి అయ్యారు. మంగళగిరి నుంచి 91 వేల ఓట్ల భారీ ఆధిక్యతతో గెలిచిన నారా లోకేష్‌కు కీలకమైనశాఖలు లభించాయని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ఈసారి విద్యాశాఖ ఆయనకు అప్పగించడంతో డిఎస్‌సి పోస్టుల భర్తీ మొత్తం ఆయన పర్యవేక్షణలోనే జరగనుంది. విద్యాశాఖను గతంలో జిల్లాలో 2009లో అప్పటి తాడికొండ ఎమ్మెల్యే డొక్కా మాణిక్యవర ప్రసాద్ నిర్వహించారు. లోకేష్ హయాంలో గతంలో మంగళగిరి నియోజకవర్గంలో కొన్ని ఐటి కంపెనీలు ప్రారంభం అయ్యాయి. భవిష్యత్తులో జిల్లాలో మరికొన్ని కంపెనీలు రానున్న ఐదేళ్లలో వచ్చే

▶ 2లో

చెట్లతో మూసుకుపోయిన అన్నవరం మేజర్ కాల్వ

మరమ్మతుల్లో ఐదేళ్ల నిర్లక్ష్యం

- నీరు పారలేని విధంగా కాల్వలు
- మొక్కలు, పూడికతో అధ్వానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నాగార్జున సాగర్ కుడి కాల్వలు మరమ్మతులకు నోచక నీటి పారుదల ప్రశ్నార్థకమైంది. ఏడాదికి లేదా కనీసం రెండేళ్లకోసారి మేజర్ కాల్వలకు మరమ్మతులు చేపట్టాల్సి ఉండగా గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా పూడిక పుల్ల తీసిన పాపాన పోలేదు. దీంతో కాల్వలన్నీ మట్టితో పూడుకపోవడంతో కంపచెట్లు పెరిగి నీటి పారుదలకు అడ్డంకిగా మారాయి. నాగార్జునసాగర్ కుడికాల్వ ఆయకట్టు పరిధిలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాలోని కొంత భూమితో కలిపి మొత్తం 11.80 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది. 6.74 లక్షల ఎకరాల నీటి ఆధారిత భూమి ఉండగా 5 లక్షల ఎకరాలకు పైగా ఆరుతడి పంటలకు అనువైన సాగు

▶ 2లో

రక్తదానం చేస్తున్నవారితో మాట్లాడుతున్న జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

విద్యార్థులు భారీగా రక్తదానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అవసరమైన రోగులకు రక్తం అందించ గలిగితే ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని గుంటూరు జిల్లా ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా స్థానిక మెడికల్ కళాశాలలో జిజిహెచ్ రక్తనిధి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించగా విశేష స్పందన వ్యక్తమైంది. డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 190 యూనిట్లు, మెడికల్ కళాశాలలో 85 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు. ప్రస్తుతం రక్తం ఎంతో మందికి అవసరమైందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వాస్పత్రిలో రోగులకు ప్రతిరోజూ వివిధ రకాల ఆపరేషన్లతోపాటు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తం అవసరం ఏర్పడుతోందని చెప్పారు. ఇలాంటి సమయాల్లో మెడికల్ కళాశాల విద్యార్థులు స్వచందంగా ముందుకు వచ్చి రక్తం దానం చేయడం అభినందనీయమన్నారు. ఆస్పత్రిలో కాకుండా బయట రక్తదానం చేయడం వల్ల అది వ్యాపారంగా మారే అవకాశాలున్నాయని అన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుపై లాయర్ల సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

గత ప్రభుత్వ హయాంలో తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ సిఎం చంద్రబాబు సంతకం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గుంటూరులో న్యాయవాదులు శుక్రవారం విజయోత్సవాలు నిర్వహించారు. ఈ చట్టం రద్దు కోసం బార్ అసోసియేషన్ తరుపున మూణ్ణెల్లపాటు రిలేదీక్షలు, ఇతర రూపాల్లో నిరసనలు చేపట్టారు. అనేక పోరాటాల నేపథ్యంలో ఎన్నికలప్పుడు హామీనిచ్చిన టిడిపి ప్రస్తుతం ఆ చట్టాన్ని రద్దు చేయడం హర్షణీయమని అన్నారు. ఈ చట్టం కొనసాగితే ప్రతి ఒక్కరికీ ఇబ్బందని గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రభుత్వానికి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులు సోమసాని బ్రహ్మానందరెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఉమేష్‌చంద్ర, నీలం రామ్మోహనరావు, చిగురుపాటి రవీంద్రబాబు, కొల్లి శంకరరావు, పి.రాజారావు, కె.వి.కె.సురేష్, లావు అంకమ్మ చౌదరి, ఆదినారాయణ, టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్కపల్లి రమేష్, శ్రీరాం రాజీవ్ ఆనంద్, పశ్చిమ నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు కట్టా కాళిదాసు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పూడికతీత పనులు పరిశీలిస్తున్న మనోహర్

తెనాలికి యుజిడి అవసరం

మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

కొన్నేళ్లుగా పంట కాల్వలు, సైడ్ కాల్వల పూడికతీతలో నిర్లక్ష్యంతోనే రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పట్టణంలో ముత్తింశెట్టివారిపాలెం వద్ద తూర్పు కాల్వలో, మరికొన్నిచోట్ల కాల్వల్లో వ్యర్థాలు తొలగింపు, పూడికతీత పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. వర్షాకాలం రానున్న దృష్ట్యా యుద్ధ ప్రాతిపాదికన పూడికతీత పనులు చేపట్టినట్లు చెప్పారు. నాలుగు రోజులుగా మున్సిపల్, ఇరిగేషన్, డ్రెయినేజ్ శాఖల అధికారులతో సమీక్షించామన్నారు. తెనాలి ప్రాంతానికి అండర్ డ్రెయినేజీ వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం 45 కిలోమీటర్ల పొడవున, ఎనిమిది ప్రధాన కాల్వలను గుర్తించి వాటి పూడికతీత, వ్యర్థాలను తొలగించడం ద్వారా రైతులకు, ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. కాల్వలపై ఆక్రమణలు ఎక్కువయ్యాయని, వాటన్నింటి తొలగింపునకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కాల్వల పూడికతీత ద్వారా రైతులకు సాగునీరు నేరుగా పొలాల్లోకి వెళ తుందన్నారు. గత

▶ 2లో

ముగ్గురికీ కీలక శాఖలు

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉంది. నాదెండ్ల మనోహర్ 2004 నుంచి 2014 మధ్య కాలంలో డిప్యూటీ స్పీకర్, స్పీకర్ పదవులు నిర్వహించిన ఆయన తొలిసారిగా మంత్రి పదవి చేపట్టారు. మనోహర్ నిర్వహించిన శాఖలను గతంలో ఉమ్మడి జిల్లాలో కోడెల శివ ప్రసాదరావు, కాసు కృష్ణారెడ్డి, పత్తిపాటి పుల్లారావులు నిర్వహించారు. రేషన్ సరఫరాలో కీలకమైన పౌరసరఫరాల శాఖలో త్వరలో కొన్ని మార్పులు జరుగుతాయని చెబుతున్న నేపథ్యంలో ఈసారి నాదెండ్ల మనోహర్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఇంటింటికి రేషన్ వాహనాలను తొలగించి మళ్లీ డీలర్ల ద్వారానే డిపోల ద్వారా రేషన్ సరఫరా చేస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో పలు కీలకమైన మార్పులు చేసే బాధ్యత మనోహర్‌పై పడింది.

అయితే ఈ అంశంపై ఇంకా స్పష్టత రాలేదని అధికార వర్గాలు తెలిపాయి. రేషన్ పంపిణీలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా అక్రమాలను అరికట్టలేకపోతున్నారు. ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం ఆహారంగా తినడానికి అనువుగా లేవనే సాకుతో కొంత మంది వీటిని దారిమళ్లీస్తున్నారు. ఇందుకు వాహనదారులు, అధికారులు, డీలర్లు ఊతం ఇస్తున్నారు. సరఫరాలో కూడా అవినీతి అక్రమాలు ఏళ్ల తరబడి కొనసాగుతున్నాయి. వీటిని మంత్రి మనోహర్ ఎలా అరికడతారన్నదీ చర్చనీయాంశంగా మారింది. సత్యప్రసాద్ కూడా తొలిసారి మంత్రి అయ్యారు. రెవెన్యూ పరంగా ప్రభుత్వం అనేక మార్పులు చేయాలని భావిస్తున్న నేపథ్యంలో ఆయనపై కీలక బాధ్యతలున్నాయి. ప్రధానంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేయడంపై ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతున్నా అసంపూర్తిగా ఉన్న భూ హక్కు సర్వే ఎలా చేపడతారన్న అంశంపై రెవెన్యూశాఖ విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. భూ వివాదాల పరిష్కారంపై ఆయన ఎలా స్పందిస్తారన్నదీ వేచిచూడాల్సిందే.

తెనాలికి యుజిడి అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంలో సొంత ఖర్చులతో పూడికతీత చేపట్టి, సాగునీరు పొందిన దుస్థితిని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రణాళికలతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, ఇరిగేషన్ ఈఈ ఎస్.మల్లికార్జున, ఎంహెచ్ఓ డాక్టర్ కె.హెలెన్ నిర్మల, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, నాయకులు జాకీర్ హుస్సేన్, డి.అనిత, హరిదాసు గౌరీ శంకర్ పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు అభినందన సభ

ప్రజాశక్తి-చేబ్రోలు

జడ్ పి హెచ్ ఎస్ నారాకోడూరు మెరిట్ విద్యార్థులను అభినందించిన పద్మాస్ ఫౌండేషన్ చైర్మన్ చుండూరు భాస్కరరావు .2024 పదవతరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన మెరిట్ విద్యార్థులకు అభినందన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారా కోడూరులో నిర్వహించారు. పద్మాస్ ఫౌండేషన్ చైర్మన్ చుండూరు భాస్కం౯రావు ఆర్థిక సహకర ము తో అభినందన సభ ప్రధానోపాధ్యా యులు ఎం ఏడు కొండలు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి రాయల సుబ్బారావు, చుండూరు భాస్కరరావు, పి. గణేష్ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ప్రజాశక్తి -తెనాలి : తాళం వేసిన ఇంట్లో చోరీ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. టూ టౌన్ పోలీసులు శుక్రవారం వెల్ల డించిన వివరాల ప్రకారం ఐతానగర్ కు చెందిన గుంటూరు శ్యామ్ బాబు ఈనెల 11న ఇంటికి తాళం వేసి హైదరాబాద్ లో బంధువుల ఇంటికి వెళ్ళి, 12 తిరిగి వచ్చారు. బీరువా తాళాలు పగులగొట్టి రూ.లక్ష విలువైన రెండు బంగారు గొలుసులు అపహరించినట్లు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యా కానుక కిట్లు పంపిణీ

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

నియోజకవర్గంలో 10వ తరగతి విద్యార్థులు 90 శాతం పురోగతి లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక బివిఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా ప్రత్తిపాడుకు వచ్చిన రామాంజనేయులుకు ఘన స్వాగతం పలికారు. టిడిపి కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ బొమ్మకు పూలదండ వేసిన ఆయన నివాళులర్పించారు అనంతరం పాఠశాలలో విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు.

రామాంజనేయులు మాట్లాడుతూ తాను చదువుకున్న రోజుల గురించి ప్రస్తావించారు. తన దగ్గర డబ్బులు చూసి ప్రజలు తనను గెలిపించలేదని, కలెక్టర్ గా చేసిన తాను, పిల్లలకు మంచి చేస్తారని ఉద్దేశంతోతనను గెలిపించారని అన్నారు. పదో తరగతి విద్యార్థులు ఈరోజు నుంచే మంచి సాధన చేయాలని ఉన్నత చదువులకు వెళ్లాలంటే 10 లో పట్టు సాధించాలని చెప్పారు. ఎవరైతే బాగా చదువుతారో వారి పేర్లను హెచ్ఎం చెబితే వారితో 90 శాతం మార్కులు తెప్పించే బాధ్యత తనదని అన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మంచిగా చదువు చెప్పాలని, ఉపాధ్యాయులు ఎప్పుడైతే పుస్తకం చూడకుండా చెబుతారో విద్యార్థులు అప్పుడే వినగలుగుతారని అన్నారు. ప్రతిపాడు నియోజకవర్గంలో హెల్త్, ఎడ్యుకేషన్ ఈ రెండింటిని ఒక మోడల్‌గా తీసుకొని వెళ్తానని అన్నారు. కార్యక్రమంలో డీఈఓ శైలజ ఎంఈఓ రమాదేవి హెచ్ఎం శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గింజుపల్లి శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బి.రామాంజనేయులు,డిఇఒ శైలజ

విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

విద్యార్థులు భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే బి.రామాంజనేయులు అన్నారు. పెదనందిపాడు జడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి లో 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు తన పూర్తి సహకారం అందజేస్తానని, వారి తల్లి దండ్రులు ఫోన్ నెంబర్లు పూర్తి వివరాలు తనకు అందజేయాలని ప్రధానోపాధ్యాయిరాలు లక్ష్మీ దుర్గకు ఆదేశించారు. పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు విరాళం ప్రకటించారు పాఠశాల అభివృద్ధి సంఘం నాయకులు రావి శివరామ కృష్ణయ్య రూ.20 వేలు, వెల్లంకి శివ రామ ప్రసాద్ రూ.10 వేలు, మరి కొందరు కలసి రూ.20 వేలు విరాళాలుగా ప్రకటించారు. కార్యక్రమంలో ఎం ఈ ఓ లు. బాలసుబ్రహ్మణ్యం, జాకబ్, తహశీల్దార్ లాజర్, ఎంపిడిఒ సునీత శర్మ, నర్రా బాలకృష్ణ. పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు గుంటుపల్లి అప్పారావు, సలీం, శివరాం పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చండి

ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కైవసం చేసు కుని అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆకాంక్షలు నెరవేర్చాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చిన రామి రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం పల్నాడు బస్టాండ్ లోని సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. రామిరెడ్డి మాట్లా డుతూ నూతన కూటమి ప్రభుత్వానికి పల్నాడు జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని అన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ఉద్యోగులు తమ బాధ్యతను నిస్వార్థంగా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ పరంగా ఉద్యో గులకు రావాల్సిన రాయితీలు, ఇతర ప్రయోజనాలను సకాలంలో అమలు చేయాలని, గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. నెలలో ఒకరోజు ఉద్యోగుల గ్రీవెన్స్ డే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనం తరం జిల్లా యూనిట్ నూతన కార్యదర్శిగా ఎన్నికైన చుక్క వెంకటేశ్వర రావును జాయింట్ కార్యదర్శిగా ఎన్నికైన సిద్ధ బత్తుని వెంకటేశ్వరరావును సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ట్రెజరర్ పీటర్ డామిన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె శ్రీనివాసరావు, రాజు, వేము లయ్య, దాసు,నరసరావుపేట తాలూకా యూనిట్ అధ్యక్షు రాలు ఫ్లొరిన్స్, కార్యదర్శి శ్యామ్ పాల్గొన్నారు.

సిఎంని కలిసిన గోనుగుంట్ల కోటేశ్వరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చంద్రబాబు నాయుడుకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు చెబుతున్న కోటేశ్వరరావు

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరినట్లు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మాజీ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల కార్పొరేషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం రాష్ట్ర సచి వాలయంలో ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. చంద్ర బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్ రూ.6 వేలు, వృద్ధాప్య,వితంతు పెన్షన్ ఈ ఆర్థిక సంవత్సరం నుండి రూ .4 వేలు, కిడ్నీ ,తలసేనియా వ్యాధి బాధితులకు రూ 10 వేలు, పూర్తి అంగవైకల్యం ఉన్నవారికి రూ 15 వేలు పంపిణీ పై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పొనుగోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఐదు సంతకాలతో కొత్త సంతోషాలు'

ప్రజాశక్తి - వినుకొండ

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతూనే చంద్రబాబు చేసిన ఐదు సంతకాలతో రాష్ట్రంలోని ప్రతి లోగిలో కొత్త సం తోషాలు విరబూశాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు, ఆ తర్వాత కూడా వైకాపా చేస్తోన్న దుష్ప్ర చారాలకూ ఈ సంతకాలతో చెంపపెట్టులాంటి సమాధానం చెప్పినట్లైందని, ఆర్థికంగా, పరిపాలనపరంగా ఎన్నో సవాళ్లున్నా ఇచ్చిన మాట ప్రకారం మొదటిరోజు అలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని తెలిపారు. సంక్షేమం, ఉపాధికి ఊతమిచ్చిన సంతకా ల అనంతరం ప్రభుత్వం దృష్టి పెట్టాల్సింది గడిచిన అయిదేళ్ల అవినీతి, అక్రమాలపై అని పేర్కొన్నారు.

మరమ్మతుల్లో ఐదేళ్ల నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

భూములున్నాయి. మేజర్ కాల్వలకు అనుబంధంగా ఉన్న పంట కాల్వలను, బోదె కాలువలను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కింద మరమ్మతులు చేయిస్తుండగా కొన్ని ప్రాంతాల్లో రైతులే స్వచ్ఛందంగా బాగు చేసుకుంటున్నారు. కొన్ని పనులను చేయకుండానే కాంట్రాక్టర్లు బిల్లులు చేసుకున్నారనే ఆరోపణలున్నాయి. నాగార్జున సాగర్ కుడి కాల్వ పరిధిలో లింగంగుంట్ల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కమిటీ సమావేశాలు సైతం జరగడం లేదు. సాధారణంగా మేలో మేజర్ కాల్వల మరమ్మతులు చేపట్టి జూన్ చివరి నాటికి నీరందించాల్సి ఉంటుంది. ఆ దిశగా చర్యలేమీ గతం నుండే లేవు.

సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం

కామినేని రామరావు, కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు

తాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేసిన సాగర్ జలాలు చెరువులకు అనుకున్న స్థాయిలో చేరలేదు. ఆ అనుభవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించి కాల్వలకు మరమ్మతులు సత్వరమే చేపట్టాలి. ప్రస్తుతం బియ్యం ధరలు పెరిగిన దృష్ట్యా సాగునీరు సమృద్ధిగా అందిస్తే వరిసాగు విస్తీర్ణం పెరుగుతుంది. ఇందుకనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

మరమ్మతులకు ప్రణాళికలు

డి.వరలక్ష్మీ, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎస్ఇ

మేజర్ కాల్వల మరమ్మతులకు ప్రణాళికలు రూపొందించాం. నూతన ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే పనులు చేయిస్తాం. రైతులకు ఇబ్బందులు లేకుండా నాగార్జునసాగర్ జలాశయంలో నీటి లభ్యత మేరకు సాగునీటి విడుదలపై ప్రకటన చేస్తాం.

దర్శకుడు విక్టరీ మధుసూదన్ రావు జయంతి వేడుకలు

ప్రజాశక్త-తెనాలిరూరల్

చలనచిత్ర దర్శకునిగా విజయాన్ని తన ఇంటిపేరుగా మార్చుకున్న విక్టరి వీరమాచినేని మధుసూదన రావు చిర స్మరణీయులని వక్తలు కొనియాడారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ మినీ హాలులో ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కోఆపరేషన్ అండ్ ఫ్రెండ్షిప్(ఇస్కఫ్), తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మధుసూదన్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఫిలిం క్రిటిక్స్, కల్చరల్ ఫిలిం సొసైటీ కార్యనిర్వాహకులు రెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాను దర్శకత్వం వహించిన సినిమాల్లో సహాయ దర్శకులుగా వ్యవహరించిన 31 మంది పైగా దర్శకులుగా గుర్తింపు పొందారని అన్నారు. తన దర్శకత్వంలో కథలే హీరోలు అన్నారు. నాగయ్య, కన్నాంబ, ఎన్టీ రామా రావు, అక్కినేని నాగేశ్వరరావు, శోభన్ బాబు, కృష్ణ, జగ్గయ్య, సావిత్రి, కష్ణకుమారి, కాంచన నుంచి నాగార్జున, జగపతిబాబు వరకూ ఆయన సినిమాల్లో నటించారని అన్నారు. అనంతరం తెలుగు సాంస్కతిక ఉద్యమశీలి బెల్లంకొండ వెంకట్ మాట్లాడారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాశక్తి-అచ్చంపేట

మృతురాలు అనూష

అనుమానాస్పద స్థితిలో జక్కు లూరి అనూష(26) గృహిణి మృతి చెందిన సంఘటన అచ్చంపేట లోని ఎస్సీ కాలనీలో శుక్రవారం చోటు చేసు కుంది మతురాలు అనూష భర్త రాఘవ ఇరువురు ఘర్షణ పడిన ఘటనలో భర్త కొట్టిన దెబ్బలకు అనూష అపస్మారక స్థితిలోకి వెళ్ళింది అనంతరం ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న అంటూ రాఘవ తల్లిదండ్రులకు సమాచారం అం దించారు ఈ క్రమంలో కుమార్తె మృతిపై అనుమానం ఉం దంటూ మతురాలు తల్లి రాజకుమారి అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు అచ్చంపేట సిఐ కాలేశావళి కేసు నమోదు చేశారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి తరలించారు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

కాజాలో సెల్ ఫోన్ దొంగల హల్ చల్

ఫోన్ చేసుకుంటానంటూ.. ఫోన్ మాయం చేసిన దొంగలు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

ఫోన్ చేసుకుంటానని చెప్పి ఫోన్ ఎత్తుకొని దొంగలు పరారైన సంఘటన మంగళగిరి మండలం ఖాజా గ్రామంలో చోటుచేసుకుంది. గురువారం రాత్రి గ్రామానికి చెందిన శాంసన్ అనే యువకుడు సెల్ ఫోన్ చూస్తూ ఉండగా గుర్తు తెలియని వ్యక్తి అతని వద్దకు వచ్చి అర్జెంటుగా ఫోన్ కాల్ చేసు కోవాలంటూ తన మొబైల్ ఇవ్వాలని కోరాడు. అర్జెంట్ అని చెప్ప డంతో ఫోన్ ఇచ్చాడు. ఫోన్ ఇచ్చిన వెంటనే ఫోన్ చేస్తున్నట్లు నటించి ఫోన్ తీసుకొని కొద్దిగా దూరంలో ఉన్న అతని అను చరుల బైక్ ఎక్కి పారిపోయాడు. క్షణాల్లో జరిగిపోయిన ఈ ఘటనలో బాధితుడు వారిని వెంబడించాడు. కాజా గ్రామం నుండి టోల్గేట్ వరకు స్థానికుల సహకారంతో వెంబడించి టోల్గేట్ వద్ద పట్టుకున్నారు. అక్కడే డ్యూటీలో ఉన్న రక్షక్ పోలీసులకు బైక్ పై వెళ్తున్న ముగ్గురు దొంగలను స్థానికులు పట్టించారు. మంగళగిరి రూరల్ పోలీసులు వారి నీ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. స్టేషన్కు తరలించే క్రమంలో ముగ్గురులోని ఒక వ్యక్తి పరారైనట్లు సమాచారం. పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నారు.

రాజధానిలో అదనంగా పారిశుధ్య కార్మికులను నియమించాలి : సిఐటియు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులను అదనంగా నియమించాలని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి శుక్రవారం తుళ్లూరులో ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో 400కు పైగా పారిశుధ్యకార్మికులు రాజధాని గ్రామాలలో పారిశుధ్య విధులు నిర్వహిస్తే, వైసీపీ ప్రభుత్వంలో కార్మికులపై వేధింపులు తట్టుకోలేక సగానికి సగం మంది కార్మికులు పని మానేసి వేరే పనులకు వెళుతున్నారని అన్నారు. తుళ్లూరు మండలంలోని గ్రామాలలో 160 మంది పారిశుధ్య కార్మికులు మాత్రమే నేడు విధుల్లో ఉన్నారని వీరిపై పని భారం పెరిగి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 160 మంది పారిశుధ్య కార్మికులు కూడా ఎక్కువయ్యారు. ఇంకా కొంతమంది కార్మికులను తొలగిస్తామంటూ ఇప్పటివరకు సిఆర్డిఏ అధికారులు చెబుతూ వచ్చారని అన్నారు. కార్మికులు తగ్గటం, ఉన్న కార్మికులను కూడా సూపర్వైజర్లు తమ ఇష్టానుసారంగా పనిష్మెంట్ల పేరుతో దూర గ్రామాలకు పంపించడంతో గ్రామాలలో పారిశుధ్య విధులకు ఆటంకం ఏర్పడుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. గత టిడిపి ప్రభుత్వం రాజధాని గ్రామాల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇచ్చిందని, తర్వాత వచ్చిన ప్రభుత్వం రాజధానిలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. ఒక దశలో కార్మికులందరినీ తొలగించేందుకు కూడా ప్రయత్నాలు చేసిందని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గతంలో వలె గ్రామాలలో పారిశుధ్యానికి ప్రాధాన్యతనిస్తూ, తగ్గిపోయిన కార్మికుల స్థానంలో అదనంగా కార్మికులను నియమించాలని, గ్రామాల్లో పారిశుధ్యం కు ఆటంకం కలగకుండా చూడాలని, ప్రస్తుతం పని చేస్తున్న కార్మికుల పై పడుతున్న పనిభారాన్ని తగ్గించాలని రవి కోరారు. కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకొని ఏ గ్రామాల్లో పనిచేస్తున్న కార్మికులను ఆ గ్రామాల్లో నే పని చేయించేలా సిఆర్డిఏ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎం రవి ప్రభుత్వాన్ని కోరారు.

మున్సిపల్ కార్మికులకు సమ్మెకాలం జీతం చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు వేతనం, పండుగ కానుక రూ.1000లు వెంటనే చెల్లించాలని సిఐటియు అనుబంధ ది గుంటూరు జిల్లా మున్సి పల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు కోరారు. శుక్రవారం నగర కమిషనర్ కీర్తి చేకూరిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సమ స్యల పరిష్కారం కోసం సమ్మె చేయడం జరిగిందని, ఈ సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 16 రోజుల సమ్మె కాలాన్ని రెగ్యులర్ చేస్తూ జీతం చెల్లించాలని జీవో జారీ చేసిందన్నారు. కావున జీవో ప్రకారం సమ్మెకాలం వేతనం చెల్లించాలని, అలాగే సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పండుగ కానుక వెయ్యి రూపాయలు కూడా ఇవ్వాలని కోరారు. వీటితోపాటు హెడ్ వాటర్ వర్క్సులో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ పరికరాలు, టూల్ కిట్స్ అందజే యాలని, నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు ప్రతి సంవత్సరం లాగే యూనిఫారం ఈ సంవత్సరం కూడా వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు 9 నెలల పాటు మూడు వేల రూపాయల చొప్పున జీతం బకాయి ఉన్నదని, ఆ బకాయిలు చెల్లించాల న్నారు. ఆయా సమస్యలపై కమిషనర్ స్పందిస్తూ వెంటనే ఫైల్స్ తయారు చేసి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ను కలిసిన వారిలో యూనియన్ నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు, నగర కమిటీ సభ్యులు వై.ప్రభుదాసు, కె.మరియదాసు, జి శ్రీనివాసరావు, కుంభ శివయ్య, కాళంగి భాగ్యరాజు, బాల ప్రసాద్, రెహమాన్, తదితరులు ఉన్నారు.

నురాని మదరసా నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు పట్టణంలోని 29వ వార్డులో దగ్గర గల బరాయే ఖావాతీన్ ఇస్లాహి నూరాని మదరస నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. దువాలో పాల్గొన్నారు. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మహిళల్లో ముస్లింల ధార్మిక సిద్ధాం తాలు, సంస్కృతీ సంప్రదాయాలు గురించి తెలియచేయడానికి ఇలాంటి మదర సాలు దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులను ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫైరోజ్ ఖాన్, సయ్యద్ అమీన్ పీర్, రహంతుల్లా, మక్బూల్ బేగ్, షేక్ బాజీ సాహెబ్, జానీ బేగ్, టిడిపి నేత షేక్ సుల్తాన్, మదరస కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE, KRISHNA, AT MACHILIPATNAM
A.S. No. 48/2022

Between :-
పామర్తి వెంకట రమణారావు .... అప్పిలెంటు
వర్సెస్
1. పామర్తి శ్రీనివాసరావు,
2. పామర్తి రత్న సురేష్ .... రెస్పాండెంట్లు

టు,
పామర్తి రత్న సురేష్, తండ్రి : (లేటు) లక్ష్మీపతి, రామాలయం దగ్గర, భార్గవపేట, మంగళగిరి గ్రామం & మండలం, గుంటూరుజిల్లా.

పై అప్పీలులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీకు అందని కారణంగా శ్రీ పై కోర్టువారి ఆదేశములు, అనుమతి మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపుచున్నాము. కావున మీరు స్వయంగా గానీ లేక ప్లీడరుగారి ద్వారా గానీ ది. 21-6-2024 నాడు ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియ జేసుకోవలయును. లేనిచో మీ పరోక్షమున మీకు వ్యతిరేకంగా తీర్పు చెప్పబడును.

(బై కోర్టు ఆర్డర్)

మచిలీపట్నం, ఇట్లు
ది.14-6-2024 కె.సత్యనారాయణమూర్తి
అప్పెలెంటు తరఫున ప్లీడరు

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నర్సరావుపేట,
ఇ.పి.నెం.17/2023 ఇన్ ఓ.యస్.నెం.527/2017

బిట్వీన్
పోలిశెట్టి నాగేశ్వరరావు ...డి.హెచ్.ఆర్./వాది
వర్సెస్

టు
ఆర్3): చందు నాగ కిషోర్‌బాబు,
తండ్రి వెంకట స్వామి, డోర్ నెం.10-341,
జాకీర్‌హుస్సెన్ వీధి, బెల్జియం కంపెనీ రోడ్,
వై.యస్.ఆర్.విగ్రహం వద్ద,
చిలకలూరిపేట-522616, పల్నాడు జిల్లా.
....జె.డి.ఆర్ నెం.3/ప్రతివాది

పైన తెలిపిన కేసును డి.హెచ్.ఆర్. మీపై డిక్రీ అమలు నిమిత్తము పై కోర్టులో ఇ.పి. దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టుద్వారానూ, పోస్టల్ ద్వారానూ పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిలో శ్రీ కోర్టువారు ఈ ప్రకటన ద్వారా నోటీసు మీకు తెలియపరచవలసినదిగా ఆదేశించి, సదరు కేసును ది.28-06-2024కు వాయిదా వేసివున్నారు. కనుక పైన తెల్పిన తేదీన ఉదయం 10.00 గం.లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు కేసును మీ పరోక్షములో తీర్మానము చేయబడును.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

చిలకలూరిపేట,
తేది:14-06-2024

ఇట్లు
నక్కా రమేష్ బాబు, శ్రీమతి కోటేశ్వరమ్మ,
న్యాయవాదులు, చిలకలూరిపేట,
సెల్ నెం.9848850512, 9441276128.

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	29,324
మిర్చి ఎగుమతి	:	31,130
మిర్చి నిల్వ	:	10,588

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 18,000
నెం.5	11,000 - 16,000
273	10,000 - 16,000
341	8,500 - 17,200
నాన్ ఎసి	
తేజ	8,000 - 19,700
బడిగి	9,000 - 17,000
దేవనూరు డీలక్స్	8,500 - 14,500
తాలుకాయలు	5,000 - 10,500
ఎసి	
334	11,000 -14,500
నెం.5	13,000 - 14,000
273	14,500 - 15,000
341	8,000 - 17,000
4884	14,500 - 17,000
తేజ	9,000 - 20,000
బడిగి	9,000 - 16,500
తాలుకాయలు	5,000 -11,500

నిరుద్యోగుల్లో ఆనందం: టిడిపి

ప్రజాశక్తి -తాడేపల్లి రూరల్

మాట్లాడుతున్న అమరా సుబ్బారావు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సిపై తొలి సంతకం చేయడంతో నిరుద్యోగుల్లో ఆనందం వెళువిరిసిందని టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి టీడీపీ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ సియం చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై, రెండో సంతకం సామాజిక పెన్షన్లు రూ.4 వేలకు పెంపు ఫైల్ పై మూడో సంతకం అన్నక్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం, స్కిల్ సైన్సెస్ ఫైల్ పై విద్యార్థుల సమక్షంలో ఐదో సంతకాన్ని చేశారని అన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ కు, ఐటీశాఖ మంత్రిగా అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.టిడిపి నాయకులు కొల్లి శేషు,దోప్పలపూడి జ్యోతి బస్,కానుగోలు కోటేశ్వరరావు,జనసేన పార్టీ నాయకులు మేకల రాజా,పసుపు లేటి అశోక్,బొర్రా కష్ణా వందన,షేక్ నాగుల్,కంచర్ల రంగారావు,దేవర భార్గవ్ యాదవ్ పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి -తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో శుక్రవారం టిడిపి నాయకులు విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ ను, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు, తెలుగుదేశం వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, షేక్ కాలేషా, పాఠశాల ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, నాయకులు కత్తిక శ్రీరాములు, కాట్రగడ్డ లక్ష్మణ్ రావు, షేక్ నాగూర్ వలి పాల్గొన్నారు.

ఐదు సంతకాలతో భద్రత, భరోసా

ప్రజాశక్తి -మంగళగిరి

మాట్లాడుతున్న నియోజకవర్గ నాయకులు

నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు చరిత్రలో ఏ ముఖ్య మంత్రి చేయని విధంగా మొదటి రోజునే ఐదు చరిత్రాత్మక ఫైళ్లపై సంతకాలు చేశారని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు అన్నారు. శుక్రవారం మంగళగిరి నియోజకవర్గంలో పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మండల అధ్యక్షులు తోట పార్థసారథి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఐదు అంశాలకు సంబంధించి లబ్ధి పొందబోయే లబ్ధిదారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, బీజేపీ రాష్ట్ర చేనేత కన్వీనర్ జగ్గారాపు శ్రీనివాసరావులు మాట్లాడారు.సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అయిదేళ్ల అరాచక వైసిపి పాలనకు అలవాటు పడిన యంత్రాంగమంతా ఎంత త్వరగా వారివారి పద్ధతులను మార్చుకుంటే అంతమేలని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం పండరీపురంలోని తన నివాసానికి వచ్చిన ఉద్యోగస్తులతో ఆయన మాట్లాడారు. సమస్యలతో తమవద్దకు వచ్చే ప్రజలందరికీ ప్రతిఒక్క అధికారి, ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది జవాబుదారీ తనంతో వ్యవహరించాలని ఆయన సూచించారు.

సాగుకు రైతు సిద్ధం..

విత్తన కొనుగోలే కీలకం

- ప్రభుత్వం నుండి అందని రాయితీ విత్తనాలు
- దిగుబడి పేరుతో రైతుకు వ్యాపారుల ఎర
- బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలంటున్న అధికారులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

వర్షాల నేపథ్యంలో ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. అన్నీ అనుకూలిస్తే మరో 15 రోజుల్లో పత్తి విత్తనాలు నాటడం, సోయాబీన్ ఎదబెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా లేకుంటే మొదటికే చేటు వస్తుందని రైతులను వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు. సాగులో కీలకమైన విత్తన కొనుగోలులో హడావుడి వద్దని, అన్నీ చూసుకుని జాగ్రత్తగా కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు.

మండలంలో 10 వేల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా కాగా గతేడాది 8 వేల ఎకరాల వరకూ మిర్చి సాగైంది. అయితే ఈ ఏడాది ఇది సగానికి తగ్గుతుందని, ప్రతిగా సోయాచిక్కుడు సాగయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతోపాటు 300 ఎకరాల వరకూ పసుపు, వరి, శనగ, అరటి, ఇతర పంటలు సాగవుతున్నాయి. వర్షాలు సమృద్ధిగా ఉంటాయనే వాతావరణ శాఖ ప్రకటన నేపథ్యంలో ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అయితే అందుకు తగ్గట్టుగా విత్తనాలను ప్రభుత్వం రైతులకు సరఫరా చేయడం లేదు. పచ్చిరొట్ట విత్తనాలు మినహా మిగతా పంట విత్తనాలేమీ రాయితీపై అందించడం లేదు. కొద్ది రోజులాగితే కంది విత్తనాలు పంపిణీ చేస్తారని తెలిసింది. ఈ క్రమంలో విత్తనాల కోసం ప్రైవేటు డీలర్లపైనే రైతులు ఆధారపడాల్సి వస్తోంది. దీంతో తక్కువ ధర, అధిక దిగుబడులంటూ రైతులను నమ్మిస్తున్న కొంతమంది వ్యాపారుల ఏ విత్తనాలుబడితే ఆ విత్తనాలు అంటగడుతున్నారు. ఇలా నమ్మి రైతులు నష్టపోయిన ఘటనలు గతంలో కోకొల్లలు.

మోసపోతే వెంటనే మాకు చెప్పండి

నకిలీ విత్తనాలతో మోసపోతే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించాలి. పోలీసులకు కూడా ఫిర్యాదు చేయవచ్చు. విత్తనాలలో నాణ్యత లేక దిగుబడి కోల్పోయినట్లు గమనిస్తే సదరు విత్తన కంపెనీపై వ్యవసాయ శాఖ అధికారి ద్వారా జిల్లా అధికారికి ఫిర్యాదు చేయించి తగిన పరిహారం పొందవచ్చు. రైతులు సంబంధిత బిల్లులు భద్రంగా పెట్టుకోవాలి. ఇటీవల అన్ని దుకాణాల్లోనూ తనిఖీలు చేపట్టాం. నాణ్యతలేని విత్తనాలు అమ్మితే కఠిన చర్యలుంటాయని దుకాణదారులకు హెచ్చరించాం.

శాంతి, మండల వ్యవసాయాధికారి, పెదకూరపాడు.

విత్తన కొనుగోలులో తీసుకోవాల్సి జాగ్రత్తలు

వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన అధికృత డీలర్ల నుంచే విత్తనాలు కొనాలి. బిల్లులు తప్పనిసరిగా తీసుకోవడంతోపాటు వాటిపై అమ్మకందారుని పేరు, అమ్మకపు పన్ను నంబరు, విత్తన రగం, బ్యాచ్ నంబరు, గడువు తేదీ, రైతు వివరాలు, విక్రేత సంతకం, తేదీలు, ధర, కంపెనీ పేరు ఉండాలి. లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాల నుంచి విత్తనాలు కొనకూడదు. విత్తన ప్యాకెట్, సీసా సంచి డబ్బాలపై సీల్ ఉందో లేదో సరిచూసుకోవాలి. బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలి. ఏ దశలోనైనా లోపం కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖాధికారులను సంప్రదించాలి. మిషన్ కుట్టుతో ఉన్న ఎరువులు సంచులను కొనాలి. ఒకవేళ చేతి కుట్టు ఉంటే సీసము, సీలు ఉందో లేదో గమనించాలి. కొనుగోలు సమయంలో డీలర్ రికార్డుల్లో రైతు విధిగా సంతకం చేయాలి. ఎరువుల నాణ్యతపై అనుమానం ఉంటే వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో ఎరువులను పరీక్షించుకోవాలి. పురుగుమందు అయితే డబ్బాపై డైమండ్ ఆకారంలో పురుగు ముందు స్థాయిని తెలిపే రంగులు ఉంటాయి. అత్యంత విషపూరితమైతే ఎరుపు రంగు, విషపూరితమైతే ఆకుపచ్చ రంగు గుర్తులుంటాయి. పురుగుమందులు రెండు మూడు రకాలు కలిపి వాడరాదు. వాడిన డబ్బాలు సీసాలను ధ్వంసం చేసి గోతిలో పూడ్చి పెట్టాలి, పురుగు మందుల వాడకానికి వినియోగించిన పాత్రలను ఇతర అవసరాలకు ఉపయోగించకూడదు.

న్యాయదేవత విగ్రహం వద్ద హర్షం వ్యక్తం చేస్తున్న లాయర్లు

చట్టం రద్దుపై న్యాయవాదుల హర్షం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రజల ఆస్తులకు రక్షణ లేని ల్యాండ్ టైంటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయటం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు శుక్రవారం ధన్యవాదాలు తెలుపుతూ సత్తెనపల్లి పట్టణంలోని తాలూక కోర్టు ప్రాంగణంలో టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు మద్దినేని వెంకట చలపతిరావు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. న్యాయదేవత విగ్రహానికి పూలమాల వేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్, ఇతర సీనియర్ న్యాయవాదులు మాట్లాడారు. అనంతరం కాక్షిదారులకు, న్యాయవాదులు, న్యాయవాద గుమాస్తాలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎ.జయరాం, పి.వెంకట కోటయ్య, కె.వీరభాస్కరరెడ్డి, డి.శ్రీనివాసరావు, పి.రాజు, జి.అజయ్ కుమార్,షేక్ జానీ ఖాజావలి, కె.వెంకటేశ్వరరావు, బి.ఎల్.లక్ష్మీకోటేశ్వరరావు, బి.సంగీతరావు, సిహెచ్ చినసత్యనారాయణ, యు.మధు, యేసురత్నం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ సిఎం చంద్రబాబు సంతకం చేయటం శుభపరిణామని పలువురు న్యాయవాదులు అన్నారు. వినుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెఎస్ఎంవి నాయుడు ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద అభినందన సభ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, ఇతర నాయకులు, ప్రముఖ న్యాయవాదులు చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు వల్ల నష్టాన్ని న్యాయవాదులు గుర్తించి ఉద్యమించారని, విశాల మద్దతు వచ్చిందని చెప్పారు. చంద్రబాబు తన హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, కోశాధికారి శ్రీనివాసరావు సిహెచ్. బ్రహ్మం, సీనియర్ న్యాయవాదులు ఎన్.రామకోటేశ్వ రరావు, టి.హనుమంతరావు, ఎం.జ్ఞానేశ్వర్‌రావ్, సిద్దయ్య, జె.తిరుపతి రావు, బి.శ్రీనివాసరావు, వై.శ్రీనివాసరావు, ఎం.సీతారామాంజనేయులు, శివశంకర్‌బాబు, ఎన్.రమణారావు పాల్గొన్నారు.

నేడు విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల నియోజకవర్గ చరిత్రలోనే కనీవినీ ఎరుగని మెజార్టీతో విజయం సాధించిన అనంతరం నియోజకవర్గానికి శనివారం తొలిగా వస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ఘన స్వాగతం పలకనున్నట్లు కూటమి పార్టీల నాయకులు తెలిపారు. ఉదయం 10 గంటలకు కారంపూడి మండలం పేటసన్నిగండ్లలోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి కారంపూడి, దుర్గి, మాచర్ల పట్టణం మీదుగా వెల్దుర్తి వరకు విజయోత్సవ ర్యాలీ ఉంటుందని తెలిపారు.

కోడెల క్రీడా ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నరసరావుపేట

పట్టణంలోని డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు క్రీడా ప్రాంగణానికి వైసిపి పాలనలో జిల్లా క్రీడా ప్రాంగణంగా పేరు మార్పు చేశారని, అయితే అభివృద్ధిని మాత్రం విస్మరించారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విమర్శించారు. కూటమి గెలిచిన రెండో మరుసటి రోజే కోడెల అభిమానులు జిల్లా క్రీడా ప్రాంగణం పేరు మార్చడంతోపాటు పసుపు రంగులు వేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్, జిమ్, షటిల్ కోర్టులను పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హయాంలో రాజకీయాలకు వేదికలుగా చేశారని ఆరోపించారు. ఇకపై అభివృద్ధి పనులు చేస్తామన్నారు. స్టేడియానికి వచ్చేవారు ఇబ్బంది సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కె.విజయ్ కుమార్, జి.శేఖర్, చిన్నపరెడ్డి, కె.బాబు, మాబు, జి.పెద్దిరెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

వాటన్నింటికీ కోడెల పేరు పెట్టాలని వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంతో పాటు నియోజకవర్గంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా కృషి చేస్తానని, ఆయన స్ఫూర్తితో అభివద్ధి పనులు చేపడతానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఎమ్మెల్యే అరవిందబాబును కోడెల అభిమానులు శుక్రవారం కలిసి సత్కరించారు. కోడెల హయాంలో రూపు దిద్దుకున్న జెఎన్‌టియు కళాశాల, 200 పడకల ప్రభుత్వ ఆస్పత్రి, అండర్ గ్రౌండ్ బ్రిడ్జీలకు డాక్టర్ కోడెల శివప్రసాదరావు పేరు పెట్టాలని కోరారు. పల్నాడు రోడ్డు కోట సెంటర్ ప్రధాన కూడళ్లతో పాటు నరసరావుపేట నియోజకవర్గంలో కోడెల శివప్రసాదరావు విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్య మాట్లాడుతూ నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో కోడెల శివప్రసాదరావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఆయన పేరును చిరస్థాయిగా ఉంచుతాయన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం.రవి, కె.నాగజ్యోతి, కె.లక్ష్మీ, జి.చిన్ని, జి.సత్యనారాయణ, అబ్దుల్ గఫర్, షరీఫ్, ఎస్.ప్రసాద్, నరహరి, బి.పేరయ్య, కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వేధింపులు తాళలేక కాంట్రాక్టు ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - రెంటచింతల

అధికారుల వేధింపులు తాళలేక మండలంలోని సత్రశాల వద్ద కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు కాంట్రాక్టు ఉద్యోగి ఇస్లావత్ సేవానాయక్ గురువారం రాత్రి ఆత్మహత్యాయత్నం చేశాడు. మండలంలోని జెట్టిపాలేనికి చెందిన సేవానాయక్ ఇంటర్ వరకూ చదివి ఏడుళ్లగా విద్యుత్ ప్రాజెక్టులో సివిల్ డిపార్టుమెంట్‌లో పని చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో కిడ్నీలో రాళ్లకు సంబంధించి ఆపరేషన్ చేయించుకున్న సేవ నాయక్ తనను మెకానికల్ డిపార్ట్మెంట్‌లోకి మార్చాలని ఉన్నతాధికారులకు విన్నవించారు. అందుకు వారు అంగీకరించినా సెక్షన్ అధికారి అంగీకరించకపోవడంతో పలుమార్లు తెలుగు నాడు కార్మిక ఉద్యోగ సంఘ నాయకుల దృష్టికీ తీసుకెళ్లారు. అయినా ఫలితం లేకపోవడంతో గడ్డిమందు తాగి నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి చాలా విషయమంగా ఉన్నట్లు తెలిసింది.

బీసీ బాలుర హాస్టల్ వార్డెన్‌గా సుశీల

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని బీసీ బాలుర హాస్టల్ వార్డెన్‌గా కె.సుశీల శుక్రవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఇప్పటిదాకా గంగాధర్ ఇన్‌ఛార్జి వార్డెన్‌గా వ్యవహరించారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
శనివారం 15 జూన్ 2024

మాట్లాడుతున్న పాశం రామారావు

కూటమి హామీలను అమలు చేయాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎన్నికల ప్రచారంలో టిడిపి కూటమి చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం మంగళగిరి రూరల్ కమిటీ సమావేశం శుక్రవారం సిపిఎం కార్యాలయంలో సిపిఎం సీనియర్ నాయకులు మొసలి పకీరయ్య అధ్యక్ష తన నిర్వహించారు. సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతూ నియోజక వర్గంలో 22వేల కుటుంబాలు ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకొని నివాసం ఉంటున్నారని వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్‌ను వెంటనే పూర్తి చేసి 26 వేల ఎకరాలకు సాగునీటిని అందించాలని కోరారు. వ్యవసాయ సీజన్ పనులు ప్రారంభ మయ్యాయని, కానీ నేటికీ పంట కాలవలలో తూటికాడను తొలగించలేదని చెప్పారు. పంట కాలవలలో తూటికాడను తొలగించి మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ రాజధాని అభివృద్ధికి నిధులు కేటాయించాలని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి సాధించాలన్నారు సమావేశంలో సిపిఎం నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి, యు.దుర్గారావు టీ ప్రసాద్ రెడ్డి, సింహాద్రి సుమా పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై న్యాయవాదుల హర్షం

ప్రజాశక్తి - మంగళగిరి : దుర్మార్గమైన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పట్ల మంగళగిరిలో న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మంగళగిరి నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోర్టు సముదాయాలు ఎదుట బాణసంచా కాల్చి , స్వీట్స్ పంచి సంతోషం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు కూరపాటి మురళీ రాజు మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు టిడిపి జాతీయ అధ్యక్షులు ఏపీ నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైసీపీ సర్కార్ తెచ్చిన దుర్మార్గమైన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల హామీల అమలులో భాగంగా గఎన్నికల హామీ మేరకు జూనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయలు స్టయిఫండ్, న్యాయవాదులకు ఇల్లు కట్టించి ఇస్తామన్న హామీ అమలుపరస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులు వి .రత్న ప్రసాద్, నూతలపాటి నంబూద్రిపాడ్,. రెంటపల్లి రాజేష్, కట్టపోగు కోటేశ్వరరావు, రేఖ శ్రీ, రజిని, హైకోర్టు న్యాయవాది ఉమర్, తోట నరసింహారావు, కంచర్ల ప్రకాశరావు ఇంకా పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి తెనాలి** :ప్రజల ఆస్తులకు రక్షణ లేని విధంగా, లోపభూయిష్టంగా గత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం హర్షణీయమని టిడిపి లీగల్ సెల్ నాయకులు మద్ది మల్లికార్జున రావు, ప్రముఖ న్యాయవాది తాడిపోయిన శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు పెద్ద ఎత్తున సుదీర్ఘ నిరసన వ్యక్తం చేసిన విషయం గుర్తు చేశారు. న్యాయవాదుల ఆందోళన పరిశీలించిన టిడిపి, కూటమి అధికారంలోకి రాగానే ఆ యాక్ట్ ను రద్దు చేస్తామని ప్రకటించి, అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు ఆ హామీని నెరవేర్చారన్నారు. కె కనకరాంబాబు, అనిత, లలిత , విజయ్ రెడ్డి, ప్రదీప్ అరిఫ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు హర్షణీయం

ప్రజాశక్తి-గుంటూరు :ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ నూతన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతకం చేయటం హర్షణీయం అని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రం, నీతిఆయోగ్ ఆదేశాల మేరకు గత ప్రభుత్వం తెచ్చిన ఉత్తర్వులలో భూ యజమానులకు నష్టం కలిగించే అనేక నిబంధనలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు హామీ మేరకు చట్టాన్ని రద్దు చేయటం హర్షణీయం అని, అయితే భవిష్యత్‌లో వేరొక రూపంలో తిరిగి పునరుద్ధరించకుండా ఉండాలని కోరారు.

నివాళులర్పిస్తున్న జొన్నా శివశంకరరావు తదితరులు

సిపిఎం అభిమాని మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి :ఉండవల్లికి చెందిన సిపిఎం అభిమాని బండారు కోటేశ్వరమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. కోటేశ్వరమ్మ భర్త కృష్ణమూర్తితో పాటు 1980 నుంచి సిపిఎం అభ్యున్నతికి కృషి చేశారు. కోటేశ్వరమ్మ భౌతికకాయాన్ని సిపిఎం సీనియర్ నాయకలు జొన్నా శివశంకరరావు, రైతు సంఘం నాయకులు జగదీశ్వరరెడ్డి సందర్శించి నివాళలుర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అలాగే సిపిఎం నాయకులు ఈమని రామారావు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, శివయ్య, శంకర్ నివాళులర్పించారు.

27న మెడికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మహాసభ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జీజీహెచ్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 27 వ తేదీన 18 వ రాష్ట్ర మహాసభ సందర్భంగా పోస్టర్ ను సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ నెల 27 వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో లో 18 వ మహాసభలు ప్రారంభించేందుకు పోస్టర్ ను ఆవిష్కరించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అందుబాటులోకి తేవాలి

ప్రజాశక్తి-గుంటూరు: ఇసుక పాలసీని సవరించి, ఇసుకను అందుబాటులోకి తేవాలని, తద్వారా భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని సిఐటియు తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి పి దీవెనరావు కోరారు. శుక్రవారం డొంక రోడ్డులోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో సమావేశంలో వారు మాట్లాడుతూ గుంటూరు నగరంలో గత నెల రోజుల నుండి ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ పనులు నిలిచిపోయి, కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ఇసుక వ్యాపారులు సిండికేట్ అవటం వల్ల ఇసుక కొరత ఏర్పడి, అధిక ధరలకు విక్రయిస్తున్నారని, దీనివలన చిన్న చిన్న గహాలు నిర్మించుకునేవారు, రిపేర్లు చేయించుకునేవారు ఇబ్బంది పడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నూతన ఇసుక పాలసీ పేరుతో భవన నిర్మాణ కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. అదేవిధంగా సంక్షేమ బోర్డులోని నిధులను దారి మళ్లించి, కార్మికుల క్లైయిమ్స్ క్లియర్ చేయకుండా పెండింగ్‌లో ఉంచారన్నారు. కావున నూతన ప్రభుత్వం ఇసుక పాలసీని సవరించి, ఇసుక అందుబాటులోకి తెచ్చి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

హింసాత్మక పాలనకు చెంపపెట్టు : ఆలపాటి

ప్రజాశక్తి తెనాలి

ప్రజలు నిశ్శబ్ద విప్లవం ద్వారా గత ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేశారని, ఫలితంగా కూటమికి ఘన విజయం చేకూరిందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. స్థానిక కొత్తపేటలోని పార్టీ కార్యా లయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1983లో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ ప్రభంజనాన్ని తలపించే రీతిలో ఈ ఎన్నికల ఫలితాలు ఉన్నాయన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష నేత స్థానంలో చంద్రబాబు చేసిన శపథం ప్రజా విజయం ద్వారా నెరవేరిందన్నారు. అధికార మదంతో చంద్రబాబుపై ఎన్ని రకాలుగా వ్యక్తిగత విమర్శలు చేసినా ప్రజా సమస్యలపై పోరాడడంలో ఏనాడు ఆయన వెనకడుగు వేయలేదన్నారు. వై నాట్ 175 అన్న జగన్ అహంకారానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రజా వేదిక కూల్చడం ద్వారా జగన్ విధ్వంసక పాలనకు తెర తీసారని, అదే ఆయన పతనానికి నాంది పలికిందన్నారు. రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి హింసాత్మకంగా పాలించాలన్న దృక్పథం ఉన్న ఏ వ్యక్తికైనా ఇదే శాస్తి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పై తొలి సంతకం చేశారని, అలాగే పేదవాడి ఆకలి తీర్చటానికి అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, సామాజిక భద్రత పింఛన్లు పెంపు వంటి హామీలపై సంతకాలు చేశారన్నారు. గుంటూరు జిల్లాకి గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర, కేంద్ర మంత్రి పదవులతో మహర్దశ పట్టిందన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్, జె మహేష్, రావి చిన్ని, మహమ్మద్ ఖుద్దూస్, నలుకుర్తి రమేష్ పాల్గొన్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న డిఎస్పి రమేష్

మనోహర్‌ని గెలిపించినందుకు

ఆలపాటికి పోలీస్ అధికారులు అభినందనలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కూటమి విజయంలో ముఖ్య భూమిక పోషించిన మాజి మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను తెనాలి డిఎస్‌పి ఎం రమేష్ శుక్రువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలుపొంది, ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆలపాటికి పలువురు పోలీసు అధికారులు అభినందనలు తెలియజేశారు. టు టౌన్ సి ఐ ఎ సుధాకర్, ఎస్ రమేష్ బాబు, తాలూక ఎస్ఐ పి కోటేశ్వరరావు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు అభినందనలు తెలియజేసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

మంత్రి మనోహర్‌కు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి తెనాలి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాదెండ్ల మనోహర్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, వివిధ శాఖల అధికారులు శు క్రవారం శుభాకాంక్షలు తెలిపారు. జనసేనలో కీలక నేతగా ఎదిగిన నాదెండ్ల మనోహర్ కు చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో కీలక మంత్రిత్వ శాఖ లభించింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజునే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు మనోహర్, లోకేష్ తదితర మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. అధినేత చంద్రబాబు సారథ్యంలో శాఖల కేటాయింపును శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా మనోహర్‌ను టిడిపి రాష్ట్ర మహిళా విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి జాస్తి సరళ దంపతులు అభినందించారు. రూరల్ గ్రామం అంగలకుదురుకు చెందిన గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి ఆధ్వర్యంలో మనోహర్ ను అభినందిం చారు. మురళితోపాటు అంగలకుదురు ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, గణేష్ యూత్ సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో విశ్వాసంతో కూటమికి విజయాన్ని చేకూర్చారని, పాలనా పరమైన విధానాలలో కూడా ప్రభుత్వం అంతే బాధ్యతతో వ్యవహరిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మనోహర్ ను అభినందిస్తున్న జాస్తి సరళ దంపతులు



మనోహర్ ను అభినందిస్తున్న వీరవల్లి మురళి, నాగభూషణం

కొండలరావుకు ఎంపీ బాలశౌరి అభినందనలు

ప్రజాశక్తి - మంగళగిరి

గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో శ్రీ వల్లభనేని బాల శౌరిచే గన్నవరం నియోజక వర్గ ఎలక్షన్ ఇంఛార్జిగా నియమితులు అయిన తిరు మల శెట్టి కొండలరావును శు క్రవారం మచిలీ పట్నంలోని ఎంపీ బాలశౌరి నివాసంలో అభినంది ంచారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ గన్నవరం నియోజక వర్గంలో జనసేన పార్టీకి మెజార్టీ తీసుకు రావటానికి కొండలరావు విశేష కృషి చేశారని అన్నారు. కొండలరావుకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి బందర్ పార్లమెంట్ పరిధిలో అత్యధిక మెజార్టీ రావడానికి తోడ్పాటు అందించారని తెలిపారు.

జాతీయ పురస్కారం అందుకున్న కేరళ కలెక్టర్ స్వగ్రామంలో అభినందన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణానికి చెందిన ఐఎఎస్ విఆర్ కృష్ణ తేజ కేరళలో త్రిసూర్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వ హిస్తున్నారు. ఆయనకు జాతీయ బాలల రక్షణ కమిషన్ పుర స్కారాన్ని ఇటివల ఢిల్లీలో అందుకున్నారు. శుక్రవారం స్వగ్రామానికి వచ్చిన ఆయనను పలువురు పట్టణ ప్రముఖులు కలసి అభినందనలు తెలిపారు. వారిలో ఆయనకు అ త్యంత సన్నిహితులైన జనసేన పార్టీ నాయకులు మండల్ నేని చరణ్ తేజ, సుబ్బయ్య తోటలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

వసతి గృహాల్లో దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని దొడ్లేరు, క్రోసూరు గ్రామాల్లోని అన్ని వసతి గృహాల్లో మలాథియాన్ 25 శాతం పౌడర్ తో దోమల నిర్మూలన కార్యక్రమం శుక్రవారం చేపట్టినట్లు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా స్కూల్ ప్రిన్సిపాల్ ఇందిరా ప్రియదర్శిని బీసీ హాస్టల్ వార్డెన్ బండి రత్తయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ఆరోగ్య ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సిఎం ఫోటోలను తొలగించండి

ప్రజాశక్తి-ఈపూరు

సచివాలయ భవనంపై ఉన్న మాజీ సిఎం జగన్ ఫొటో

ప్రభుత్వ భవనాలు అయిన సచివాలయాలపై నవరత్నాల పేరుతో ఉన్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఫొటోలను తొలగించాలని పంచాయతి కార్యదర్శి రమేష్‌ను గ్రామస్తులు కోరారు. అలాగే, భవన నిర్మాణం ముందు భాగంలో శిలాఫలకంపై మాజీ సిఎం ఫోటో, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఫోటోలు ఉండడంపై నా అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటిని తొలగిస్తామని పంచా యతి కార్యదర్శి హామీ ఇవ్వడంతో వారు అక్కడి నుండి వెళ్ళి పోయారు. ఫిర్యాదు చేసిన వారిలో చాపల మల్లయ్య,జగం ముసలయ్య, ప్రసాదు, చాపల శీను ఉన్నారు.

నేడు జూలకంటి బ్రహ్మారెడ్డి విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో శనివారం ఉదయం 10 గంటల నుండి ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మారెడ్డి విజయోత్సవ ర్యాలీ జరగుతుందని పట్టణ దేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కొమెర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావులు తెలిపారు. వారు విలేఖరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం కారంపూడి మండలం పెటసన్నిగండ్ల వద్ద ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజల అనంతరం బ్రహ్మారెడ్డి ర్యాలీలో పాల్గొని దుర్గి, మాచర్ల మీదగా వెల్దుర్తి చేరుకుంటారని తెలిపారు. ర్యాలీలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రక్తదానం .. సామాజిక బాధ్యత

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టం, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ శ్రీకేష్ లత్కర్ బాలాజీరావు ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేట ఫార్మసీ కాలేజీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, మానవతా దక్పథంతో రక్తదానం చేయాలని, ముఖ్యంగా ఈ రోజు ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు . కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని తెలిపారు. అనంతరం కెఎంఎన్‌వి శ్రీనివాస గుప్తా, డాక్టర్ రహమతుల్లా,బివిఎల్ ప్రసాద్ , బత్తుల మురళి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 38 మంది విద్యార్థిని విద్యార్థులు రక్త దానం చేశారని నిర్వాహకులు తెలిపారు.

83 సార్లు రక్తదానం చేసిన సురేష్ కు ఘన సన్మానం

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, ఐదవ వార్డ్ కౌన్సిలర్ పీవీ సురేష్ బాబును శుక్రవారం గుంటూరు మెడికల్ కాలేజీలో జరిగిన రక్తదాన శిబిరంలో ఘనంగా సన్మానించారు. 83 సార్లు రక్తదానం చేసి ఉపరాష్ట్ర చేతుల మీదుగా వార్డు అందుకున్న బెస్ట్ సోషల్ యాక్టివ్ వర్కర్. పీవీ సురేష్ బాబును సన్మానించుకోవటం సంతోషంగా ఉందని రక్తదాన శిబిరం నిర్వహణ కమిటీ సభ్యులు కొడియాడారు. ఈ సందర్భంగా పీవీ సురేష్ బాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలు అవుతున్నటువంటి మీ అందరిని అభినందిస్తున్నారని అన్నారు. ఎంతోమంది అభాగ్యుల ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలను స్ఫూర్తిగా తీసుకొని అందరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. రక్తం ఇవ్వడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉంటామని మానసికంగా ఉల్లాసంగా శారీరకంగా దఢంగా ఉంటామని ఆయన తెలిపారు.

నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం

గుంటూరు మెడికల్ కళాశాలలో పివి సురేష్‌బాబును సన్మానిస్తున్న చిత్రం

ఘనంగా 'అంగన్వాడీ పిలుస్తుంది'

ప్రజాశక్తి - వినుకొండ

'అంగన్వాడీ పిలుస్తుంది' కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం వినుకొండ సిడిపిఒ కార్యాలయంలో అంగన్వాడీలు ఘనంగా నిర్వహించారు. కఈార్య క్రమానికి శిశు సంక్షేమ శాఖ పిడి ఉమారాణి, సిడిపిఓ, సెక్టార్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. వినుకొండ ప్రాజెక్టు పరిధిలోని 34 కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా చిన్నారులను కేంద్రాల్లో చేర్చుకునేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పిడి ఉమారాణి మాట్లా డుతూ గర్భిణులు, బాలింతలు,

మూడేళ్ల పిల్లలను అంగ న్వాడీ కేంద్రాల్లో చేర్చుకునేందుకు అవగాహన కల్పిం చినట్లు చెప్పారు. పూర్వ ప్రాథమిక విద్యకు అవసరమైన పుస్తకాలు, ఆట వస్తువులు సరఫరా చేస్తున్నట్టు వివ రించారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ సెం టర్లలో చేర్పించాలని కోరారు.

కలెక్టర్ ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైద్య వత్తి నుండి రాజకీయాలలోకి వచ్చిన తనను ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని వైద్య వృత్తి రాజకీయం రెండు కళ్ళని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధులుగా ఉన్న వారు సమస్యలన్నీ గాలికి వదిలేశారన్నారు. ప్రస్తుతం తాను నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఎటువంటి సమస్య ఉన్నా నేరుగా ప్రజలు ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు.నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలతో పాటు అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఏమైనా సమస్యలు ఏర్పడితే తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్ఆయన కోరారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. పలు సమస్యలను విన్నవించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కపిలవాయ విజయకుమార్, టిడిపి రొంపిచర్ల మండల అధ్యక్షులు పులుకూరి జగ్గయ్య, ఇమిడిశెట్టి కాశయ్య, గాడిపర్తి సురేష్,చిన్నప రెడ్డి, తల్లపనేని భుజంగరావు, గూడూరు శేఖర్,బాలు,పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

ఈపూరులో..

మెగా డీఎస్సీపై యువత హర్షం

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అత్యధికలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ పైన తొలి సంతకం చేయడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి యువత పాలాభిషేకం చేశారు.

హోంమంత్రి పదవితో ఎస్సీలకు రాజకీయ గుర్తింపు

ప్రజాశక్తి-ఈపూరు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళా ఎమ్మెల్యే వంగలపూడి అనితకు రాష్ట్ర హోంమంత్రి, విపత్తు నిర్వహణ పదవులు ఇవ్వటాన్ని హర్షిస్తూ మండల కేంద్రం ఈపూరు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు గ్రామ సెంటర్లో చంద్రబాబు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి బందెల కన్నయ్య మాట్లాడారు.

సిఎం చంద్రబాబు బాధ్యతల స్వీకరణోత్సవంలో క్రోసూరు మోడల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - క్రోసూరు

ఈ నెల 14న సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించే క్రమంలో భాగంగా, 5 ఫైళ్ళ సంతకాలలో ఒకటైన స్కిల్ డెవలెప్మెంట్ లో భాగంగా విద్యార్థులతో మమేకమై, వారి మనోభావాలకు అనుగుణంగా సలహాలు, సూచనలను చంద్రబాబు స్వీకరించారని

సిఎం చంద్రబాబునాయుడుతో మోడల్ స్కూల్ విద్యార్థులు, ప్రిన్సిపాల్ తదితరులు

క్రోసూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మేరీ సూజన్ తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆరుగురు విద్యార్థినీ విద్యార్థులు, ప్రిన్సిపాల్ హాజరై, చంద్రబాబు నాయుడు ప్రశ్నల కను గుణంగా 'సమాధానాలిచ్చినట్లు చెప్పారు.

7, 8,9 తరగతుల్లో ఖాళీల భర్తీకి 22న ప్రవేశ పరీక్ష

క్రోసూరు మోడల్ స్కూల్లో 7,8,9 తరగతులలో చేరాల నుకునే విద్యార్థులకు ఈ నెల 22 వ తేదీన ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ మేరీ సూజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో చేరాలను కునే విద్యార్థులు 18వ తేది నుండి 21 వరకు పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 వరకు దర ఖాస్తులు ఇవ్వాలని చెప్పారు. అలా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మాత్రమే 22 వ తేదీ ఉదయం 10 నుండి 12 గంటల వరకు జరిగే ప్రవేశపరీక్ష రాసే అవకాశము ఉంటుందని చెప్పారు. 7 నుండి 9వ తరగతి వరకు ఏ క్లాసు లో చేరాలనుకుంటే దాని ముందు తరగతికి సం బంధించిన సబ్జెక్టుల ఒక్క హిందీ తప్ప మిగిలిన తెలుగు, ఇంగ్లీషు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులలో 20 మార్కుల చొప్పున 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. ఖాళీలను మెరిట్ ,రోస్టర్ విధానంలోనే భర్తీ చేస్తామని ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపయోగించు కోవాలని కోరారు. వివరాలకు క్రోసూరులోని మోడల్ స్కూల్‌లో సంప్రదించాలన్నారు.

బక్రీద్ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో బక్రీద్‌ను హైకోర్టు ఆదేశాలకు మేరకు, జంతుహింస నివారణ చట్టాల ఉల్లంఘనలు జరగకుండా అహ్లాదకర వాతావరణంలో సజావుగా నిర్వహించుకునేలా సంబంధిత శాఖల నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , జిల్లా ఎస్పీ తుషార్ దూడీతో, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాద్‌తో కలసి బక్రీద్ నేపథ్యంలో నోడల్ అధికారులు, జంతుహింస నివారణ సంఘం ప్రతినిధులు, మతపెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 17న బక్రీద్ రోజు జంతువధలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనధికారికంగా జంతువధలు, జంతు వధ చట్టాలు ఉల్లంఘన జరగకుండా ప్రత్యేక టీంలు నిరంతరం నిఘా పెట్టి పర్యవేక్షించటం జరుగు తుందన్నారు. జంతువులు అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ గోవధ నిరోధక చట్టం 1977 ప్రకారం గోవులను వధించరాదని, అదేవిధంగా చూలు గేదెలు, మూడు నెలలు దూడలు కలిగిన పశువులను వధించరాదన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు నిర్ధారణ చేసిన పశువులను మాత్రమే నిర్దేశించిన జంతువధశాలలో వధించాలన్నారు. అధికారులతో పాటు , మత పెద్దలు, జంతు హింస నివారణ సంఘం ప్రతినిధులు జంతు వధ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జంతు హింస నివారణ చట్టాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జంతు వధలకు తాత్కలికంగా ఏర్పాటు చేసిన జంతు వధ శాలలపై మున్సిపల్ అధికారులు విస్తత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో పాల్గోన్న జంతు హింస నివారణ సంఘం ప్రతినిధులు తెలిపిన అంశాలపైన నోడల్ అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ మాట్లాడుతూ జంతుహింస నివారణ చట్టాలు ఉల్లంఘనలు జరగకుండా ప్రత్యేకంగా పికెట్లు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షించటం జరుగుతుందన్నారు.గతంలో చట్టాల ఉల్లంఘనలకు పాల్పడిన వ్యక్తులను బైండోవర్ చేయటం జరిగిందని, పోలీస్ స్టేషన్ పరిధిలోను, సబ్‌డివిజన్ పరిధిలోను ప్రత్యేకంగా పోలీస్ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి జంతు హింస నివారణ చట్టాలపై అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. జంతు హింస నివారణ సంఘాల ప్రతినిధులు చట్టాల ఉల్లంఘనలపై సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి లేదా సబ్ డివిజన్ అధికారికి అవసరమైతే తనకైన ఫోన్ చేసి సమాచారం అందించవచ్చున్నారు. బక్రీదు పర్వదినం శాంతి సామరస్యములకు విఘాతం కలిగించకుండా ఆహ్లాదకర వాతవరణంలో జరుపుకునేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.సమావేశంలో ఆర్‌డిఒ శ్రీకర్, పశు సంవర్ధక శాఖ జెడీ జెపీ వెంకటేశ్వర్లు, జెడ్పీ సిఇఒ వసంతరాయుడు, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ జమీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అనధికారికంగా గోవధ చేస్తే చర్యలు

గుంటూరు నగరంలో బక్రీద్ పండుగ సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని, నగరపాలక సంస్థకు ముస్లిం మత పెద్దలు సహకరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కోరారు. ఈనెల 17న బక్రీద్‌ను పురస్కరించుకొని కమిషనర్ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నిర్వహణపై ముస్లిం మత పెద్దలు, గోసంరక్షణ సమితి సభ్యులు, పోలీసు, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. అనధికార జంతు వధ నిషేదమని, నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన జంతు వధశాలను వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు వెంకట కృష్ణయ్య, వెంకటలక్ష్మీ, సిఎంఒహెచ్ డాక్టర్ ఆషా, యంహెచ్ఒ(ఎఫ్ఏసి) మధుసూదన్, ఎస్-ఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు చెప్పారు. శుక్రవారం తాడేపల్లి టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే ప్రభుత్వం మెగా డిఎస్‌సి, భూ హక్కు చట్టం రద్దు, రూ.4 వేలు పింఛను, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణనపై సిఎం ఐదు సంతకాలు పెట్టిన సంగతిని గుర్తు చేశారు. మంగళగిరి నుంచి అత్యధిక మెజార్టీతో గెలిచిన నారా లోకేష్‌కు ఐటి, విద్యాశాఖ మంత్రిగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం సరైన సమయంలో ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని తెలిపారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ కార్యదర్శి దారా దాసు, మాజీ మున్సిపల్ చైర్మన్ మహాలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు కేశి వెంకటేశ్వరరావు, ఒలేటి రాము పాల్గొన్నారు.

రక్తదానానికి యువత ముందుకు రావాలి : కలెక్టర్

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పలువురు బ్లడ్ డొనేషన్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

విద్యార్థులు, యువతీయువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని గుంటూరు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ శుక్రవారం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించింది. శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ వేణుగోపాలరెడ్డి ప్రసంగించారు. రక్తదానం అంటే ఒక ప్రాణాన్ని కాపాడటమేనని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. ఈ సందర్భంగా సేవాదక్పథంతో శిబిరాన్ని నిర్వహించి రక్తాన్ని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి అందజేస్తున్న యూనివర్సిటీ యాజమాన్యాన్ని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆర్ ప్రేమకుమార్, గుంటూరు జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, యూనివర్సిటీ డైరెక్టర్లు రేవతి బాలక్రిష్ణన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరంలో 180 మంది విద్యార్థులు, ఉద్యోగులు రక్తదానం చేశారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సేకరించిన రక్తాన్ని ఆస్పత్రి బ్లడ్ బ్యాంకు కు తరలించారు. రక్తదాతలను సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.

ఎస్ఆర్ఎం వర్సిటీలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - మంగళగిరి : ప్రపంచ రక్త దాన దినోత్సవం పురస్కరించుకొని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 52 సార్లు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న మంగళగిరి ఎల్బీనగర్ కు చెందిన డిటైర్డ్ ఏఎస్ఐ కొలుసు మోహనరావును కమిషనర్ ఘనంగా సన్మానించారు.

ప్రజాశక్తి తెనాలి : వైద్యరంగంలో డాక్టర్ శారద స్వచ్ఛందంగా అందిస్తున్న సేవలు గొప్పవని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు, శారద సర్వీస్ సొసైటి నిర్వాహకులు డాక్టర్ శారద రూపొందించిన 'జీవ' పుస్తకావిష్కరణ సభలో ఆలపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన ఆవిష్కరణ సభలో ముందుగా పుస్తకం ప్రాధాన్యతను డాక్టర్ శారద వివరించారు. పుస్తకావిష్కరణకు ముందు నాట్యాచారిణి ఎ వెంకటలక్ష్మి శిష్య బృందం రక్త దానం పై రూపొందించిన నత్యరూపకాన్ని ప్రదర్శించారు.

సోషల్ మీడియాలో సిఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు

శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు ఫిర్యాదు

ప్రజాశక్తి -మంగళగిరి

సీఎం నారా చంద్రబాబు నాయుడుపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీనివాస్ రెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు శుక్రవారం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్న ఆర్కే గ్రూపు సభ్యులు శ్రీనివాస్ రెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నరేంద్ర (బాబి) మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, టీడీపీ నాయకులపై సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. కావాలనే వైసీపీ నాయకులు టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టే ధోరణి పోస్టులు పెడుతున్నారని చెప్పారు. టీడీపీవి ఫ్యాక్షన్ రాజకీయాలు కాదని క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు. చిర్రావూరు గ్రామంలో టీడీపీ జనసేన నాయకులు వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేశారని వైసీపీ ఎంటీఏంసీ అధ్యక్షులు వేమారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. వైసీపీ నాయకులే తప్పులు చేసి వాటిని టీడీపీకి అంటగట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న హామీని వైసీపీ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగులను జగన్ నట్టేట ముంచాడన్నారు. అందుకే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి నిరుద్యోగులతోపాటు అన్ని వర్గాల ప్రజలు ఓటుతో బుద్ధి

చెప్పారన్నారు. ఎన్నికల హామీ మేరకు సీఎం చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టడం శుభపరిణామన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ కార్యదర్శి కొదమల సైమన్, నియోజకవర్గ నాయకులు గోసాల రాఘువ, చింతా వెంకటేశ్వరరావు, తిరువీదుల బాపణయ్య, బూదాటి శ్రీనివాసరావు, వల్లభనేని భార్గవ్, కొండా జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బాలల విద్యతో మెరుగైన సమాజం

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లా న్యాయసేవాధికార సంస్థ, చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్‌తో కలసి శుక్రవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్ధసారధి, ఇన్‌చార్జి జిల్లా న్యాయసేవాధికారి ఎ.అనిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్ధసారధి 'బాలకార్మిక వ్యతిరేక మాసం' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలని, తల్లి తండ్రులకు పిల్లలందర్నీ స్కూల్‌కు పంపించే విధంగా అవగాహన కల్పించాలని, చట్టాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అనిత మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. విద్యావంతులైన బాలల వలన మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎ.గాయత్రీ మాట్లాడుతూ 2017 -2019 తో పోల్చుకుంటే 2023-2024కి బాల కార్మికుల సంఖ్య గణనీయంగా తగిపోయిందన్నారు. జిల్లా బాలల రక్షణాధికారి సిహెచ్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 30వ తేదీ వరకూ ఎన్‌సిపిసి ఆదేశాల మేరకు బాల కార్మికుల స్పెషల్ డ్రైవ్ నిర్వహించటం జరుగుతుందని, ఇప్పటివరకు 6 మంది బాల కార్మికులుగా గుర్తించి, వారిని సంరక్షించటం జరిగిందని తెలియచేశారు. చైల్డ్ రైట్స్ అడ్వొకెసి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కె.సమీర్ మాట్లాడుతూ జిల్లాలో ఇతర రాష్ట్రం నుండి వచ్చిన పిల్లలు ఎక్కువగా పనిచేస్తున్నారని తెలిపారు. బచపన్ బచావో రాష్ట్ర కోఆర్డినేటర్ జి.తిరుపతిరావు మాట్లాడుతూ పోలీసు సిబందితో మనమందరం సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సీనియర్ ప్యానల్ అడ్వకేట్ కె.కాళిదాసు మాట్లాడుతూ బాలకార్మికుల చట్టాల గురించి తెలియచేశారు.కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, చైల్డ్‌హెల్ప్‌లైన్ సబ్బంది, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్లు, పారా లీగల్ వాలంటీర్లు, భారతి సోప్ వర్క్స్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి :విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8.30 గంట నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉండవల్లి గుహల నుంచి పెనుమాక వరకు అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇ అక్కల సత్యనారాయణ, ఎఇ షణ్ముకరావు ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపు పది విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి తెనాలి :పదోతరగతి ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు వేజెండ్ల వెంకట సుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులు వేజెండ్ల ఉమామహేశ్వర్ శుక్రవారం తెలిపారు. ఈనెల 16న సాయంత్రం ఐదు గంటలకు బుర్రిపాలెం రోడ్డులోని భాష్యం స్కూల్ పక్క రోడ్డులోని ఆయన స్వగహంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంపిక చేసిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1, 116తో పాటు, డిక్షనరీ అందించనున్నట్లు తెలిపారు.

టిడిపిలోకి మాలమహానాడు అధ్యక్షుడు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

గుంటూరు జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు జ్యోతుల బాబి టిడిపిలో చేరారు. తెనాలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజి మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమక్షంలో తన మిత్ర బృందంతో కలసి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన అభ్యర్థులకు ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర టిడిపి నాయకులు కత్తెర సురేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మున్న, దుర్గ ప్రసాద్, దిలీప్ కుమార్ నాయక్, మనోహర్, భాష, అజయ్ కుమార్, సుల్తాన్, కష్ణం రాజు, సతీష్ కుమార్, జహీర్, సత్య సాయి, కుమార్, సదా శివ, బాబు తదితరులు ఉన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, శుద్ధపల్లి నాగరాజు, అత్తోట శరత్ బాబి ని అభినందించారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు వార్డు సచివాలయాల వారీగా శానిటేషన్ కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నగరంలోని శానిటేషన్ కార్యదర్శులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాలిడ్‌వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాల మేరకు నగరాల్లో ప్లాస్టిక్ ఉత్పత్తి, వినియోగంపై ప్రతి శానిటేషన్ కార్యదర్శి అంచనా, అవగాహన కల్గి

పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్న అనిల్‌కుమార్

ఉండాలన్నారు. తమ పరిధిలో ప్రతి రోజు ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల్లో ప్లాస్టిక్, బ్యాన్ చేయబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌గా విభజన చేసి అంచనా చేయాలన్నారు. ఈఅంచనాల మేరకు ఏప్రాంతంలో ఎక్కువగా నిషేధిత ప్లాస్టిక్ వినియోగం జరుగుతుందో గుర్తించి, వాటి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవడానికి వీలు కల్గుతుందని తెలిపారు. సమావేశంలో ఎంహెచ్ఓ(ఎఫ్ఏసి) మధుసూదన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ నారాయణ, జీఎంసి ఎస్ఎస్‌లు ఆనందకుమార్, రాంబాబు, ఆయుబ్ ఖాన్, సోమ శేఖర్, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈఏపి సెట్‌లో జి.వి.ఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇటీవల నిర్వహించిన ఎపి ఈఏపి సెట్ ఫలితాల్లో గుంటూరు జి.వి.ఆర్. విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చారు. పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని సంస్థ డైరక్టర్ తురకా వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో జి.సాయిమకర దీపిక 5463 ర్యాంకు, ఎ.సిద్దిక్ 9873 ర్యాంకు, జి.ప్రణీత 11,209, వై.తరుణ్‌సాయి 15,942, ఎం.శ్రీవల్లి 19,075 ర్యాంకు సాధించారని తెలిపారు. బైపిసి విభాగంలో డి.చైతన్య కార్తీక్ రాష్ట్రస్థాయిలో 5956 ర్యాంకు, బి.నిర్మల 19948 ర్యాంకు సాధించారని తెలిపారు. షార్టు టర్మ్ కోచింగ్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరక్టర్ వీరయ్య, అద్యాపకులు అమలదాసు, శ్రీను,రవితేజ, శ్రీధర్, ఆనంద్ అభినందించారు.

ఎమ్మెల్యే నసీర్‌కు విద్యాశాఖ అధికారుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు ఎమ్మెల్యేగా ఎన్నికైన మహమ్మద్ నసీర్‌ను శుక్రవారం గుంటూరు మండల విద్యాశాఖ అధికారి నాగేంద్రమ్మ, ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎమ్‌డి.ఖాసిం కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. త్వరలో నియోజకవర్గ పరిధిలో విద్యాశాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.

చిప్స్ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలెజి ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రమేష్ హాస్పిటల్స్ నుండి పలువురు సిబ్బందితోపాటు డాక్టర్ ఆర్.మమత హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

రక్తదానం చేసిన విద్యార్థికి సర్టిఫికెట్ ఇస్తున్న డాక్టర్ రాయపాటి మమత

అనంతరం కళాశాల ఆవరణలోని సెమినార్ హాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. అనంతరం పరిసర గ్రామాలైన దాసరిపాలెం, ఓబులునాయుడుంపాలెం గ్రామాల్లో రక్తదాన ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధరరావు, ఎన్ఎస్ఎస్ విభాగ అధిపతి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

గర్భిణులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో మాతృమరణాలు సంభవించకుండా గర్భవతుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి మాత మరణాల సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ నుండి మార్చి వరకు సంభవించిన ఆరు మాత మరణాలకు గల కారణాలపై వైద్యులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైరిస్క్ కేసుల్ని ముందుగానే గుర్తించి పైస్థాయి ఆసుపత్రులకు చెకప్‌నకు, కాన్పులకు పంపించేందుకు ఆరోగ్య కార్యకర్తలు, డాక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సిజేరియన్ డెలివరీ అయిన స్త్రీని కనీసం ఐదు రోజులు తప్పనిసరిగా ఆసుపత్రిలోనే ఉంచాలన్నారు. అన్ని హైరిస్కు గర్భిణీ స్త్రీలకు ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు 8 నుండి 9 నెలల మధ్యలో చేయాలని, గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా బిపి, షుగర్, హెచ్.బి, థైరాయిడ్ పరీక్షలు చేయాలన్నారు. అధిక బరువు ఉన్న స్త్రీలు గర్భం దాల్చటానికి ముందు బరువు తగ్గించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భస్రావం మందులు గర్భకోశ నిపుణుల అనుమతి లేకుండా, మందుల దుకాణములలో విక్రయించ రాదన్న ఆదేశాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డ్రగ్ ఇన్స్పెక్టర్లకు అందజేయాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మందుల షాపులు, సిజేరియన్ కాన్పులు అధికంగా జరిగే ఆసుపత్రులను పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భవతులకు సుఖప్రసవాలు జరిగి మాత మరణాలు పూర్తి స్థాయిలో నివారించేలా ఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాద్, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి- గుంటూరు

జిల్లాలో దోమల వలన సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా దోమల నివారణకు వైద్యారోగ్య, మున్సిపల్, పంచాయితీ శాఖలు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ ౖడ్డి కీటక జనిత వ్యాధుల నివారణపై వైద్యారోగ్య, మున్సిపల్, పంచాయతీ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో మురుగు నీటి నిల్వలు ఏర్పడి పరిసరాలు అపరిశుభ్రతతో దోమలకు అవాసాలుగా మారతాయన్నారు. దీని వలన మలేరియా, డెంగీ వ్యాధి ప్రబలే అవకాశం ఉందన్నారు. దోమల వ్యాప్తికి కారణమయ్యే మురుగునీరు నిల్వలు లేకుండా కాల్వలు సక్రమంగా ప్రవహించేలా చర్యలు చేపట్టాలన్నారు. దోమల నివారణకు అవసరమైన గంబూషియా చేపలు, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ అవసరం మేరకు సిద్ధం చేసుకోవాలన్నారు. ఖాళీ ప్రదేశాల్లో, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల లార్వ నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కూలు పిల్లలలో కూడా మలేరియా, డెంగీ కేసులు నమోదవుతున్న కారణంగా జిల్లా విద్యాశాఖ అధికారి దోమల నివారణ చర్యలపై తీసుకోవలసిన జాగ్రత్తలను, పాంప్లెట్‌ను జతపరిచి, అన్ని పాఠశాలలకు పంపాలన్నారు. మలేరియా, డెంగీ కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా పారిశుధ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కార్యక్రమాల నిర్వహణతోపాటు, వ్యాధి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మున్సిపల్, పంచాయితీ అధికారులు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ళలోను, ఇంటి పరిసర ప్రాంతాల్లోను దోమలు నివారణకు చేపట్టాల్సిన శుభ్రత కార్యక్రమాలపై అంగన్ వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు విస్తత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాధ్, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.విజయలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి సుబ్బారామాయణం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న వ్యవసాయాధికారులు

విత్తనాల గోడౌన్లలో తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు

పురుగు మందుల పరీక్షా కేంద్రం ఎడిఎ సిహెచ్. తిరు మలాదేవి ఆధ్వర్యంలో విత్తన తనిఖీ స్క్వాడ్‌లు శుక్రవారం స్థానిక ఏటుకూరు రోడ్డులోని సిద్ధార్థ సీడ్స్, ఆదిత్య సీడ్స్, కావేరీ సీడ్స్ గోడౌన్‌లలో తనిఖీలు చేశారు. లైసెన్స్‌లు, సాక్టు రిజిస్టర్లు తనిఖీ చేసి, గోడౌన్‌లోని నిల్వలను పరిశీలించారు. క్రిస్టల్ కంపెనీలో స్టాకు రిజిస్టర్ లేని కారణంగా 1830 ప్రత్తి ప్యాకెట్ల విక్రయం నిలిపివేవారు. రికార్డులు సరిగా నిర్వహించకుండా, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు చేపడతామని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలలో గుంటూరు అర్బన్ వ్యవసాయాధికారి బి.కిషోర్ పాల్గొన్నారు.

వీధి కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు, యాంటి రేబిస్ టీకాలు చేయ డం జరుగుతుందని, ప్రజలు, జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు సహకరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జాతీయ జంతు సంక్షేమ సంఘం, హర్యానాచే గుర్తిం పు పొందిన స్నేహ వెల్ఫేర్ సొసైటీ టెండర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వంచే 2023-26కు గాను గుంటూరు నగర, పంచాయితీల పరిధిలోని వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ, యాంటి రేబీస్ టీకాలు నిర్వహిం చడానికి ఒప్పంద అనుమతులు పొందినట్లు తెలిపారు. జిఎంసి అధి. కారుల కమిటీ పర్యవేక్షణలో నిర్దేశిత నిబంధనల మేరకు స్థానిక ఏటు కూరు రోడ్డులోని ఏబిసి సెంటర్‌లో నిపుణులైన పశువైద్యులచే వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించి, అనంతరం వాటికి తగు వైద్యం, ఆహారం అందించి, కోలుకున్న 4 రోజుల తర్వాత మళ్లీ యధాస్థానంలో విడిచి పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. కనుక నగర ప్రజలు, జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తమ ప్రాంతాలకు జిఎంసికి చెందిన నిపుణులైన సిబ్బంది వాహనంతో వచ్చినప్పుడు వీధి కుక్కలను పట్టించడంలో సహకరించాలని కోరారు.

గ్రంథాలయ సెస్సు వసూళ్లపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి గ్రంథపాలకుడూ కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బ రత్నమ్మ అన్నారు. శుక్రవారంస్థానిక అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథా లయంలో గ్రంథాలయ సెస్సు వసూళ్లు, రీడర్‌షిప్, మెంబర్‌షిప్, గ్రంథాలయ నిర్వహణపై జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ గ్రాంథాలయ నిర్వాహకులు సెస్సు వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాలన్నారు. విద్యార్థులతో మెంబర్‌షిప్

మాట్లాడుతున్న కార్యదర్శి సుబ్బరత్నమ్మ

ఎక్కువ మందితో కట్టించి, వారికి పఠనాసక్తి పెంపొందించాలని కోరారు. గ్రంథాలయ నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని, పాఠకులు ఎక్కువ సంఖ్యలో గ్రంథాలయాలకు వచ్చేలా చూడాలని, దాతల సహకారంతో చిన్న చిన్న వనరులు సమకూర్చు కోవాలన్నారు. సమీక్షా సమావే శంలో గ్రంథాలయ సిబ్బంది యం.సీతారామయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రంథాలయాల నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.